RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి122 పేజీలు 04 గురువారం16అక్టోబర్2025



## డిపాజిట్ దక్కదు

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ వచ్చుడు కూడా కష్టమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన ఆడబిడ్డ మాగంటి సునీతా గోపీనాథ్‌ను అందరూ దీవించాలని కోరారు. ప్రధాని మోదీ గోదావరి పుష్కరాలకు ఆంధ్రకు రూ.100 కోట్లు ఇస్తే, తెలంగాణకు గుండుసున్న ఇచ్చారని, ఇదెలా సబ్‌కా వికాస్ అవుతుందని నిలదీశారు. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్లకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నదని విమర్శించారు

# దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో అపార్టుమెంట్‌లో 43 ఓట్లు దొంగ ఓట్లైతే, బోధన్‌లో బీఆర్ఎస్ హయాంలో 42 దొంగ పాస్‌పోర్టులు ఇచ్చిన సంగతి మరిచారా అంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్, మయన్మార్ దేశస్థులకు గతంలో ఆశ్రయం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాల దందాకు తెరలేపింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ క్లబ్బుల్లో డ్రగ్స్ సరఫరా చేసింది కేటీఆర్ అని మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఎంపీ విమర్శించారు. 42 శాతం అమలు ప్రాసెస్ కాంగ్రెస్ సరిగా చేయలేదన్నారు. ఈ అంశంలో బీజేపీని కార్నర్ చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు.

# ప్రజలే నా గురువులు..

మన సాక్షి గొంతుక డెస్క్ నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని కల్వకుంట్ల కవిత చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.




## సీఎం యోగి స్ట్రాంగ్ వార్నింగ్..



మన సాక్షి గొంతుక డెస్క్ దీపావళికి ముందు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆందోళనకారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పండుగ వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే జైలు పాలు కావడం ఖాయమన్నారు.ఎంతటి వారైనా చర్యలు తప్పవని.. వెంటనే జైలులో పెడతామని హెచ్చరించారు.

## క్యాన్సర్‌కు చెక్ పెట్టిన సైంటిస్టులు

మన సాక్షి గొంతుక డెస్క్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు క్యాన్సర్ రాకముందే దాన్ని నాశనం చేసే ఒక 'సూపర్ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేశారు. ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో ఈ వ్యాక్సిన్ ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిరోధించడంలో విజయవంతమైంది.ప్రత్యేక రోగనిరోధక శక్తిని పెంచే ఫార్ములాతో పనిచేసే ఈ వ్యాక్సిన్, క్యాన్సర్ కణాలను కణితులుగా పెరగకముందే గుర్తించి నాశనం చేయడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, మానవ పరీక్షలు జరగాల్సి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



## దొంతి మాధవరెడ్డి కి సీఎం పరామర్శ

మన సాక్షి గొంతుక డెస్క్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ దశదిన కర్మకు ఆయన హాజరయ్యారు.





## బీసీ బంద్‌కు కేటీఆర్ మద్దతు

మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం మాదిరే సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే ఓటు వేసేది తమ ఎంపీలేనన్నారు. "ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే చాయ్ తాగినంతసేపట్లో రిజర్వేషన్లు వస్తాయి.ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది.లోక్ సభలో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది. బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాం. ప్రధాని స్వయంగా ఓబీసీ కాబట్టి, ఆయనకి బీసీ రిజర్వేషన్లపైన చిత్తశుద్ధి ఉంటే మంచిది" అని కేటీఆర్ వెల్లడించారు.



## జిల్లా కో-కో జట్టులో ఇన్ఫెంట్ జీజస్
# విద్యార్థినుల ఎంపిక

అక్షయ, దీక్షిత ప్రతిభకు ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ అభినందనలు

శంషాబాద్, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక)శంషాబాద్‌లోని ఇన్ఫెంట్ జీజస్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు అక్షయ, దీక్షిత రంగారెడ్డి జిల్లా కో–కో జట్టుకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మరియు అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యాబోధనతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడా రంగంలోనూ రాణించాలి. తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి కీలకం. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయి. ప్రతి విద్యార్థి తన ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలి,అని పేర్కొన్నారు.అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ అక్షయ, దీక్షిత ఎంపిక మా పాఠశాలకే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణం. రాష్ట్ర స్థాయిలోనూ వీరు రాణిస్తారని మేము విశ్వసిస్తున్నాం. క్రీడలు క్రమశిక్షణ, జట్టుభావం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. మా పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుంది,అనిచెప్పారు.పాఠశాల శారీరక విద్యా ఉపాధ్యాయులు ఆనంద్, రవి మాట్లాడుతూ "విద్యార్థులు క్రీడలలో ఆసక్తి చూపి విజయాలు సాధిస్తే పాఠశాల పేరు మరింత ఎత్తుకు వెళు_ంది. ఈ విజయానికి తల్లిదండ్రుల సహకారం కూడా ముఖ్యమే, అభిప్రాయపడ్డారు



## ఘనంగా వాల్మీకి జయంతి
# ఉత్సవాలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 15 హైదరాబాద్ నీరు కుళ్ళ లో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కుల పెద్దమనిషి భోగి రాజు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా వాల్మీకి బోయ హక్కులపోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బలవంతుల రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టిలో చేర్పిస్తారు అనీ మాట ఇచ్చి తప్పడం జరిగింది ఈ ప్రభుత్వం కూడా అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకి బోయలను ఎస్టీలకు బిల్లు ప్రవేశపెట్టి దానిని కేంద్ర గవర్నమెంట్ కు పంపించి అట్టి బిల్లును  పాస్ అయ్యేవిధంగా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది వాల్మీకులు ఎస్టీల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను వినియోగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో నీరుకుల్లా మాజీ ఉప సర్పంచ్ ముష్కి లక్ష్మణ్ వాల్మీకి సంఘం గ్రామం  అధ్యక్షుడు నిగ్గుల రవి మండల ప్రధాన కార్యదర్శి గోపనమైన విష్ణు గ్రామ ప్రధాన కార్యదర్శి బలవంతుల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు ముష్కి రాజేందర్ భోగి శివ గోపనవేన రాజు కుల పెద్ద మనుషులు ముస్క సాంబయ్య పెనుకుల బిక్షపతి గోపన బోయిన రాజేందర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం శంషాబాద్‌లో
# నిరసన కార్యక్రమం

శంషాబాద్, అక్టోబర్ 15(మన సాక్షి గొంతుక )బీసీ హక్కుల సాధన సమితి, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జీవో నంబర్ 9ను వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య నేతృత్వంలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ, తెలంగాణలో బీసీలు మొత్తం 62% ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో బీసీలకూ తగిన రిజర్వేషన్లు ఇవ్వడం ఆలస్యం కావడం సమాజంలో అసమానత్వానికి దారితీస్తోందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 18వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ %–% "బీసీల హక్కులను సరిగా ఇవ్వడం అవసరం. ప్రభుత్వం ఈ అంశాన్ని సమర్థవంతంగా పరిష్కరించాలి. జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు వలన బీసీలకు న్యాయం జరిగే మార్గం తెరుచుకోవాలి,అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు,రాష్ట్ర సమితి సభ్యులు: కే. రామస్వామి, బుద్ధుల జంగయ్య,రైతు సంఘం రాష్ట్ర నాయకులు  ప్రభు లింగం,సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు: రచ మల్ల, యాదగిరి, ఎం. ఏ. రియాజ్, నీలమ్మ సిపిఐ మండల కార్యదర్శులు: నర్రగిరి, ఆనంద్ గౌడ్, నీలమ్మ రమావత్, సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ, మంజుల మండల కార్యదర్శులు: చేవెల్ల సత్తిరెడ్డి,గండిపేట్,మల్లేష్,ఇబ్రహీంపట్నం సురేష్, శంకర్పల్లి  సుధీర్,బీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు: అన్నెపు ప్రభు, డి జంగయ్య, కే రాములు, బి చంద్రయ్య, ఆనంద్ టి, శంకరయ్య, నరేంద్ర,ప్రాంతీయ నాయకులు, కార్యకర్తలు బీసీలకు తగిన రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి స్పష్టం చేశారు.



# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి


షాద్ నగర్. మన సాక్షి గొంతుకహైడ్రాతో హైదరాబాద్ నగర వాసులను అడలెత్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, సోమాజిగూడ డివిజన్లోని ఎల్లారెడ్డి గూడ బస్తీలో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తెలిపారు.ఎల్లారెడ్డి గూడ వాసులతో మాట్లాడుతూ, మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక భూత్ ఇంచార్జి రాణి, షాద్నగర్ నియోజకవర్గానికి చెందిన మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు గూడూరు జ్ఞానేశ్వర్, పెరుమాళ్ రెడ్డి, చంద్రయ్య, నాగేష్, రాజు, ఆనంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా
# తనిఖీ చేసిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ నవాబుపేట్: (రాజేష్ గౌడ్ గండేటి): చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య బుధవారం నవాబుపేట్ మండల చించల్ పేట్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీలు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు మరువవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బిజెపి అడ్డు




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ చేసిన బిల్లును గవర్నర్ సంతకం చేయకుండా నిలవరించడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 17వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజభవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు.తెలంగాణ అసెంబ్లీలో బిల్లుకు అనుకూలంగా బిజెపి ఓటు వేసినప్పటికీ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపకుండా గవర్నర్ పై ఒత్తిడి తెచ్చి బీసీలకు ద్రోహం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ పార్టీ వైఖరికి నిరసనగా బీసీలు బీసీ సంఘాలు సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగస్వాములై రాజభవన్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వానికి బిజెపికి చిత్తశుద్ధి ఉంటే భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కు కృషి చేయాలి. ఇవేమీ చేయకుండా కేవలం బీసీల కోసం బిజెపి పని చేస్తుందని చెప్పడం బీసీలను మోసం చేయడమే అవుతుందని అన్నారు. ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల ఐక్యవేదిక  తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం ఎవరిపై ఒత్తిడి తేవడం కోసం ఎవరికి వ్యతిరేకంగా బంధు నిర్వహిస్తున్నారు? బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ కు మోకాళ్ల అడ్డుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా బందు ఎవరిపై చేస్తున్నారని చెప్పకుండా బందుకు పిలుపునివ్వడం బీసీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు శీలం నరసింహారావు దివ్వెల వీరయ్య మందా సైదులు పడకంటి మురళి పెంటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం అవాస్ యోజన పథకం 2.0 అంగీకార్ పై
# అవగాహన:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం 2.0 అంగీకార్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని  మున్సిపల్ కమీషనర్ యోగేష్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రెండవ వార్డు గణేష్ నగర్ కాలనీలో అంగీకార్ -2025 బ్రోచర్ పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అంగీకార్ పథకం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బిసోళ్ళ అశోక్ కుమార్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు ఉన్నారు

# రోడ్లపై తోపుడు బండ్లను పెట్టొద్దు:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రోడ్లపై తోపుడు బండ్లను పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని చేవెళ్ల ట్రాఫిక్ ఏఎస్ఐ ఎస్ చందర్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డులో ఫుట్ పాతులపై పెట్టే పండ్ల, కూరగాయల, పూల దుకాణాలకు ట్రాఫిక్ పోలీసులు ఫైన్ లు వేసి, రోడ్లపై పెట్టరాదని సూచించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. చిన్నపాటి వ్యాపారస్తులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఏ ఎస్ ఐ కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీశైలం, శ్రీనివాస్ ఉన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ
# పశు వైద్య శిబిరాలు విజయవంతం





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం సిద్ధినేనిగూడెం, దెందుకూరు గ్రామాలలో జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలు మండల వైద్యాధికారి ఉమా కుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి ఉమా కుమారి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య బృందాలతో పశు పోషకులు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా చేయించాలని గాలికుంటు అంటువ్యాధి సోకిన పశువులు అధిక జ్వర తీవ్రతతో నోట్లో పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకుండా నీరసంచి పోతాయి ఎద్దు వ్యవసాయ పనులకు సహకరించలేవు కావున ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు వ్యాధి సోకకుండా పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరిచి అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ పశు వైద్య శిబిరాలలో పశుపోషకులు సూరంశెట్టి కిషోర్,కటికల సత్యనారాయణ రెడ్డి,వేల్పుల గోపి,కొంగల వెంకట కృష్ణారావు,వట్టి కొండ నాగేశ్వరరావు,ఈదర వేణు, యడ్లపల్లి సీతారామయ్య, పగిడిపల్లి శ్రీను,కందుకూరి మోహన్రావు,బంకా నాగేశ్వరరావు మరియు పశు వైద్య సిబ్బంది గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# బీసీలకు ద్రోహం చేసేది బిజెపి పార్టీనే....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 15 హైదరాబాద్ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే అక్కడ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లులు ఆమోదించకుండా బీసీలకు ద్రోహం చేసి చరిత్రలో బీసీల ద్రోహిగా బిజెపి మిగిలిపోయిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు.బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీసీలకు వ్యతిరేకంగా బుట్టం గారి మాధవరెడ్డి వేసిన హైకోర్టు పిల్ యొక్క ప్రతులను దగ్ధం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జనాభాలో 92 శాతం గా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కేటాయిస్తూ కేవలం 8 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించడం ఏమిటి అని ప్రశ్నించారు.అందువల్ల దేశవ్యాప్తంగా జన గణనలో భాగంగా కుల గణన చేపట్టి ఏ ఏ కులాలకు ఎంత జనాభా ఉందో తేల్చి జనాభా దామాషా ప్రకారం విద్య వైద్య ఉపాధి ఉద్యోగరంగాలతో పాటు చట్టసభల్లోనూ, స్థానిక సంస్థలలో బీసీలకు ఎస్టీలకు ఎస్సీలకు మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించాలని 56 శాతం ఉన్న బీసీలకు ఉద్యోగాలలో కేవలం ఏడు శాతం మాత్రమే వాటా దక్కిందని ఈ వివక్షత ఏమిటి అది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారులు గద్దెదించాలని అందుకు ప్రతి బీసీ కూడా నడుము బిగించాలని ఎట్టి పరిస్థితులను కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంటే బీసీలకు ఈ అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఈ విషయంలో చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య డి.ఎస్.పి నాయకులు అవిరేండ్ల నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య యడవెల్లి అరుణ్ కుమార్ , జిలకర రామస్వామి, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ తాళ్ల వెంకన్న కేతవరపు రాంప్రసాద్ మొగరాల సత్యనారాయణ యరమాద శేఖర్, సాయి చరణ్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీను పిల్లల మర్రి పుల్లారావు, మూసి ఒడ్డు సింగారం మాజీ సర్పంచి సురభి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాది నిరోధక టీకాల తనిఖీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్, జిల్లా సార్వత్రిక వ్యాది నిరోధక టీకాల నిర్వహణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్ నాయక్ అదేశాల మేరకు జిల్లా వాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ (డివి ఎమ్ ఎల్ )చింతల వెంకట రమణ బుధవారం మండల పరిధిలోని పీహెచ్సి దెందుకూరు పరిధిలో దెందుకూరు మడుపల్లి మధిర పిపి యూనిట్ పరిధిలో జరిగే నెలవారి (ప్రతి బుధవారం ప్రతి శనివారం)సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు కార్యక్రమంను ఆయన తనిఖీ చేసి టీకాలు నిల్వ పద్ధతి సరైన టెంపరెచర్ గురించి పారా మెడికల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి బిడ్డకు డోసులు వారిగా డేట్ వైజ్ గా క్రమం తప్పకుండా సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు పూర్తి చెయ్యాలి అని తెలియ పరుస్తూ కొంతమంది బాలింత లు గర్భిణీ స్త్రీలకు టీకాలు ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఇఓ గోవింద్ హెచ్ఎస్ లంకా కొండ య్య ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పాడి రైతులు శ్రద్ధ వహించాలి...

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 395 పశు వులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ15వ తేదీ నుంచి వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి ఎం శ్రీధర్ బాబు, ఎండి నజీరుద్దీన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, గోపాల మిత్రులు, వై ఆంజనేయులు ఈ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై సమావేశం

## నిర్వహించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని జ్యోతి నగర్. ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఎన్టీపీసీ జ్యోతి భవన్లో ఎన్ టి పి సి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని ఎన్ టి పి సి పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేశారు.అధికారులు చేపట్టిన పనుల వివరాలు సవివరంగా తెలుసుకుని, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమర్ధవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజనీతిజ్ఞుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ పీ జె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది.అబ్దుల్ కలాం ని ఉద్దేశించి శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ జాతీయ అభివృద్ధికి,స్ఫూర్తిని మరియు అంకిత భావాన్ని కలిగి ఉన్న ఉన్నందుకు వారి వారసత్వం సైన్స్ విద్య మరియు జాతీయ పురోధికి ఆయన అంకితభావంతో తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది భారతదేశ క్షిపణి మరియు అణు కార్యక్రమాలతో ఆయన కీలకపాత్ర నుండి అధ్యక్ష పదవి వరకు మరియు మరణించేంతవరకు ఆయన జీవితం మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ అబ్దుల్ కలాం కి 1981లో పద్మ భూషణ్ 1990లో పద్మ విభూషణ్, 1997 లో భారతరత్న అత్యున్నత పౌర పురస్కారలను అందుకున్నారు. ఐక్యరాజ్యసమితి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా నిర్వహించుకోవాలని ప్రకటించింది. తమిళనాడు లో అనేక పురస్కారాలను అందిస్తున్నారు. వారి యొక్క జీవితం యువతరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడటం జరిగింది.ఎ మోహన్,జి జోనాతాన్ బాబు,ఎ రాజేంద్ర కుమార్,పి లక్ష్మీకాంతం,డి పద్మావతి,రామకృష్ణ,యం రమేష్,యస్ రాజేంద్ర,జి ప్రీయ కుమార్ రెడ్డి,ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్,అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్జీవోస్ కాలనీలోనీ సమస్యలపై పంచాయతీ ఈ ఓకు వినతిపత్రం ఇచ్చిన కాలనీ వాసులు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 15 చేగుంట పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో రోడ్లు వర్షాలతో అధ్వానంగా మారడంతో నడవడానికి ,వెకిల్స్ పోవడానికి ఇబ్బందిగా మారడంతో పాటు విధి లైట్లు లేక చీకట్లలో నడవడానికి కష్టంగా మారింది దీనికి తోడు పాములు తిరుగుతున్నాయి,రోడ్లకు ఇరువైపుల గడ్డి,పిచ్చిమొక్కలు పెరిగినాయి,కాలనీ వాసులు గ్రామపంచాయతీ ఈఓ ను కలసి విన్నవించుకోవడం తో ఈఓ గారు వెంటనే స్పందించి రోడ్లపై మొరం,లైట్లు వేయిస్తానని,రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను గ్రాస్ కట్టారతో తీసివేయిస్తామని ఈఓ వెంకటేష్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆకుల సుఖేందర్,తుమ్మ యాదగిరి, చౌడం కిషన్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి
గొంతుక
గురువారం16అక్టోబర్2025

# ఘనంగా డా. ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమంపాఠశాల ఆవరణంలో వ్యాసరచన, జి. కె. డ్రాయింగ్ పోటీల నిర్వహణ అడ్డగుంట్టపల్లి సెంటర్ లోని అబ్దుల్ కలాం విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పణ ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ్నప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ విద్యార్థినులకు ఆత్మీయ సత్కారం...పాల్గొన్న నాయకులు...భారత రత్న, క్షిపణి శాస్త్రవేత్త పదకొండవ రాష్ట్రపతి డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం తొంబై నాలుగోవ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంట్టపల్లి లోని శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు–జ్యోతిలు కలిసి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులకు ప్రపంచ విద్యార్థుల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు.సాధారణ స్థాయి నుండి అసాధారణ అత్యున్నత స్థానానికి ఎదిగిన మహనీయులు మన దేశ పదకొండవ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, భారత రత్న అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అని తెలిపారు. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరుగుతూ పేపర్ బాయ్ నుండి దేశ అత్యున్నత స్థానం రాష్ట్రపతి పదవి పొందడని దానికి కేవలం విద్యే కారణం అని తెలిపారు. భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడని వివరించారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి సేవలను అందించే దిశగా బాగా చదవాలని ఆయన కోరారు.ఆ తరువాత గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా విద్యార్థులకు చేతులు శుభ్రంగా కడుకోవాలని శుభ్రత గురించి, ఆరోగ్యం గురించి తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలాం జీవిత చరిత్రపై, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ల గురించి వ్యాసరచన, జి. కె.డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల సౌజన్యం తో ట్రస్ట్ ఆధ్వర్యంలో అడ్డగుంట్టపల్లి సెంటర్ లోని డా. ఏ పి. జె. అబ్దుల్ కలాం విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నాజిండ్దీన్, మాజీ కార్పొరేటర్ మేకల సమ్మయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ యాకుబ్ ఆరిఫ్, సాగర్ పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు–జ్యోతి లు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ లతో పాటు నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన జడ్పీహెచ్ఎస్

## వడియారం విద్యార్థులు




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 15
చేగుంట మండలం వడియారం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ వడియారం విద్యార్థులు %ూ+ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్లో బాలురు బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న అమ్మాయి పులి అర్చన అబ్బాయి సిహెచ్ తరుణ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయినారు. ఈ సందర్భంగా హెచ్ఎం లీలావతి మాట్లాడుతూ మా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందకరమైన విషయం అని అన్నారు. ఈ సందర్భంగా పిడి నాగరాజు కు ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు లీలావతి,ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.



### షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను

## పర్యవేక్షించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణం చౌరస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రూ.27 కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిని వివరణగా అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం మరియు పారదర్శకతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %–% “గోదావరిఖని ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపాయాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ లక్ష్యం. ఇది ఒక వైపు నగర అభివృద్ధికి దోహదం చేస్తే, మరోవైపు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి,” అని అన్నారు.ఈ పర్యవేక్షన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్థానిక కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. పనుల ప్రగతిపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజల్లో ఈ ప్రాజెక్టుపై మంచి ఆసక్తి నెలకొంది. ఇది పూర్తయిన తర్వాత గోదావరిఖని ప్రాంతం వ్యాపారాభివృద్ధిలో ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందనే నమ్మకం వ్యక్తమవుతుంది



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 15
చేగుంట మండల కేంద్రానికి చెందిన వడ్డే యాదగిరి తల్లి మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర యాదగిరి, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,నాయకులు సోమ సత్యనారాయణ, జర్నల్ సింగ్, సిరివెరి లక్ష్మి ,బయ్య నాగరాజు తదితరులు ఉన్నారు

## యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ యంత్రాలు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025–2026 కింద మాన్యువల్ పవర్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు వంటి యంత్రాలు సబ్సిడీపై కేటాయించినట్లు ఏవో పి వినయ్ కుమార్ తెలిపారు. చిన్న సన్న కారు ఎస్సీ,ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం,పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. అర్హులు ఈనెల 17 నుండి 24 వరకు వ్యవసాయ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.దీనికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు పట్టాదారు పాసుబుక్కు రైతు యొక్క ఫోటో అని తెలిపారు.



## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన

నందిగామ, అక్టోబర్ 15(మన సాక్షి గొంతుక )నందిగామ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని చంద్రయన్‌గూడ, మేకగూడ, రంగాపూర్ గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సీతారాములు, పర్వతాలు, పాండురంగారెడ్డి, అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తాం” అన్నారు.

### సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో ఘనంగా

## సైన్స్ ఫెయిర్ నిర్వహణ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ప్రతి నెలలో సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో నిర్వహించే ఆక్టివిటీలో భాగంగా అక్టోబర్ నెలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ కు దాదాపు 120 మంది విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ ను తయారు చేసి తల్లిదండ్రుల సహకారంతో తీసుకొచ్చారు.ఈ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవం గురించి మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ మేరీ థామస్ పిల్లలకి సైన్స్ పట్ల అవగాహన గురించి వివరించారు.అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబి మాట్లాడుతూ పిల్లలకు శాస్త్రీయత పట్ల అవగాహన పెంపొందించుటకు ఈ సైన్స్ ఫెయిర్ చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ కోఆర్డినేటర్ సిస్టర్ ఎల్సీ థామస్ మరియు టెండర్ గార్డెన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పాఠశాల అకాడమీ కోఆర్డినేటర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి



కొందుర్గు, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక )అతి చిన్న వయసులోనే పులి పిల్లలా అద్భుతాలు చేసి చరిత్ర సృష్టించడం సాధారణ విషయం కాదని, ఇలాంటి ప్రతిభావంతులు దేశానికి గర్వకారణమని జర్నలిస్టులు కేపీ, లక్కాకుల రమేష్‌కుమార్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కుమార్తె భవ్య తేజి అండర్%–%17 విభాగంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించిన నేపథ్యంలో బుధవారం జర్నలిస్టులు ఆమెను ఘనంగా సత్కరించారు.జంగయ్య తన కూతురుతో కలిసి జర్నలిస్టు కేపీ స్వగృహానికి చేరుకుని బాలికను పరిచయం చేశారు. ఈ సందర్భంగా భవ్య తేజిని శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు.కేపీ, లక్కాకుల రమేష్‌కుమార్ మాట్లాడుతూభవ్య తేజి లాంటి బాలికలు క్రీడారంగంలో అద్భుతాలు చేసి దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలి. తాను ఎంచుకున్న మార్గంలో మరింత పట్టుదలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇలాంటి ప్రతిభావంతులకు మా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది, అని తెలిపారు.బాలికలు యుద్ధ విద్యలు, క్రీడలు వంటి రంగాల్లో ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని, తల్లిదండ్రులు ఇలాంటి ప్రతిభను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు, స్నేహితులు పాల్గొన్నారు.

# తిరుమల స్వామివారి ప్రసాదం అందజేత



మైలార్దేవ్‌పల్లి, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను బుధవారం నాడు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కటాక్షంతో రాజేంద్రనగర్ ప్రజలందరికీ శాంతి, సుఖం, సుభిక్షం కలగాలి. ప్రజల సేవే నా ధర్మం. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవిత స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మా లక్ష్యం, అని పేర్కొన్నారు.తదనంతరం నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన ధ్యేయం. పెద్దగోల్కొండ గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో విశ్లేషణాత్మక చర్చ జరిగింది. మౌలిక సదుపాయాలు, రోడ్లు, నీటి సౌకర్యాలపై దృష్టి సారించాలనే అంశాన్ని ప్రస్తావించాము. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు మా వంతు కృషి చేస్తాం,అని తెలిపారు.ఈ సందర్భంగా గోకరి శ్రీశైలం గౌడ్, ఆనేగౌని శ్రీధర్ గౌడ్, మామిడి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఖర్గేను మరోసారి పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక)జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను మరోసారి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం కోలుకున్న ఖర్గేను బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో అనిరుధ్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్యం పూర్తిగా కోలుకోవాలని, కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని, రాబోయే బీహార్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.గతంలో కూడా అనిరుధ్ రెడ్డి బెంగుళూరులోని ఖర్గే నివాసంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయనను పరామర్శించిన విషయం తెలిసిందే. పార్టీ అభివృద్ధి, నాయకుల ఏకత్వం, ప్రజా సంక్షేమం పై చర్చించామని ఈ సందర్భంగా తెలిపారు

# సంతాపూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం



కేశంపేట్, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామ శివారులో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేగుంట నుండి సంతాపూర్ వైపు వెళు_న్న కోడి దాణా లోడుతో వెళు_న్న డీసీఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తృటిలో ప్రాణాలతో బయటపడగా, స్వల్ప గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ బి. అంజయ్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రామస్థులు కూడా సహాయం అందించారు. సహాయక చర్యల్లో నర్సిరెడ్డి, కేశవులు, దుర్గం నారాయణ, బాల్‌రెడ్డి, యాలాల శేఖర్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, కోరెమోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మూడేళ్లలో బీసీలదే రాజ్యాధికారం

## టిఆర్పి అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం



షాద్ నగర్. మన సాక్షి గొంతుకషాద్‌నగర్ పట్టణంలో బీసీ ఐక్యతా స్ఫూర్తి మరింత బలపడుతోంది. టిఆర్పి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల చైతన్యమే భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయిస్తుందని అన్నారు.బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని హోటల్ గోదావరి సమీపంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో వందమందికి పైగా కొత్త సభ్యులు టిఆర్పి పార్టీలో చేరారు.మల్లన్న వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ మల్లన్న మాట్లాడుతూ....బీసీల ఆత్మగౌరవం, రిజర్వేషన్లు, రాజ్యాధికారం కోసం పోరాడే పార్టీగా టిఆర్పి రూపొందింది.78 ఏళ్ల పరిపాలనలో బీసీలు రాజాధికారానికి దూరంగా ఉంచబడ్డారు. కానీ ఇక పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనుంచి రాష్ట్ర స్థాయివరకు బీసీలు చైతన్యవంతంగా ఐక్యమవుతున్నారు.రాబోయే మూడేళ్లలో తెలంగాణలో బీసీలదే రాజ్యాధికారం స్పష్టం చేశారు. తాను నేతృత్వం వహిస్తున్న టిఆర్పి పార్టీ బీసీల హక్కుల కోసం కడపటి దాకా పోరాడుతుందని మల్లన్న స్పష్టం చేశారు.బడుగు బలహీన ప్రజల హక్కుల కోసం నిలబడుతుంది. ఈ పోరాటం కేవలం రాజకీయమే కాదు.సామాజిక సమానత్వం కోసం కూడా అని ఆయన తెలిపారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు బీసీలు ముగ్గు చూపుతున్నారని , 78 ఏళ్లకాలంలో అగ్రవర్ణ కులాల బిసి సమాజాన్ని మోసం చేస్తున్న తీరును పసిగట్టారని, చరిత్రలో వివిధ పార్టీల జెండాలు మోసం ,కానీ ప్రస్తుతం బీసీ ల జెండాలు మోస్తున్నాం. రాబోయే మూడేళ్ల కాలంలో ముఖ్యమంత్రి సీటు అధిరోహించి అసెంబ్లీ, మండలి, కార్పొరేషన్ సీట్లు సాధించి పదిలం చేసుకుంటామని, అగ్రవర్ణ కులాలు తమపై కుట్రలు కుతంత్రాలు చేస్తే, బిసిల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.అనంతరం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ... బీసీల చైతన్యం కోసం గ్రామ గ్రామాలలో కార్యచరణ రూపొందించి, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు నీరాటి ఆంజనేయులు, గుడాల గిరిబాబు , జనార్దన్, రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సోలిపేట శంకర్ ముదిరాజ్, నర్సింలు, గణేష్, యాదగిరి, రవి, శేఖర్,కూతలి వేణుగోపాల్, రామచందర్, కె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం, చిన్న మండవ రామకృష్ణాపురం గ్రామాలలో పలువురు చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు.మొదటిగా చిన్న మండవ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ లక్ష్మీనారాయణ తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం రామకృష్ణాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి కార్ డ్రైవర్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ పరామర్శలలో సంబంధిత గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఐక్యరాజ్య సమితి సమావేశానికి ఎం. పి. గడ్డం వంశీకృష్ణ



మన సాక్షి గొంతుక గోదావరిఖనిన్యూయార్క్/అక్టోబర్ 2025ఐక్యరాజ్య సమితి సమావేశానికి తెలంగాణ పెద్దపల్లి నియోజకవర్గం ఎం. పి. గడ్డం వంశీ కృష్ణకు ఇటీవల ఆహ్వానం అందగా ఆయన న్యూయార్క్ లో జరిగిన అడ్వైసరీ కమిటీ ఆన్ అడ్మినిస్ట్రేటివ్ బడ్జెటరీ క్వశ్చన్స్ (ఏ. సి. ఏ. బి. క్యూ) కి హాజరై ప్రపంచ ఆర్థిక పరిస్థితి లపై సమీక్ష సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆయన అమూల్యమైన ప్రసంగాన్ని, సలహాలను, సూచనలను ఇచ్చారు. ఆ సంస్థ చైర్ పర్సన్ జూలియానా గా స్పర్ రూయస్ యు ఎన్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఫర్ ఫైనాన్స్ అండ్ బడ్జెట్ కంట్రోల్లర్ చంద్రమౌళి రామనాథ న్ తో సమావేశమయి పలు ఆర్థిక అంశాలపై, నిరద్యోగా నివారణపై చర్చించారు. ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలన వ్యవహారలలో భారతదేశం మరో సారి గట్టిగ స్వరాన్ని బలంగా ప్రతిధ్వనింప దిశగా మరో అడుగు పడిందని పెద్దపల్లి ఎం. పి. గడ్డం వంశీ కృష్ణ తెలిపారు.

# ఆధ్యాత్మిక సేవల గుర్తింపులో తెలంగాణకు ప్రాధాన్యత



షాద్‌నగర్, అక్టోబర్ 15 (మన సాక్షి గొంతుక)తెలంగాణ ప్రాంత నాయకులకు ఆధ్యాత్మిక రంగంలో గుర్తింపు లభించడం గర్వకారణమని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణకు చెందిన ప్రముఖులకు దేవాలయాల అభివృద్ధి బోర్డుల్లో అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు బక్కని నర్సింలు అన్నారు.శ్రీశైలం పవిత్ర జ్యోతిర్లింగ క్షేత్ర అభివృద్ధి బోర్డులో సభ్యుడిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన చిలివేరి కాశీనాథ్ నియమితులైన నేపథ్యంలో జానంపేట శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనాలతో బక్కని నర్సింలు కాశీనాథ్‌కు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ు “ఆధ్యాత్మిక సేవలలో తెలంగాణ ప్రతినిధులు చోటు దక్కించుకోవడం చారిత్రాత్మకం. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సదుద్దేశంతో నాకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా అవకాశం ఇచ్చారు. అనంతరం తెలంగాణకు చెందిన నర్సిరెడ్డిని కూడా టీటీడీ బోర్డులో నియమించారు. అలాగే సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీపతి రాజేశ్వరరావు కుమారుడు శ్రీపతి సతీష్‌ను కాణిపాకం దేవాలయ అభివృద్ధి కమిటీకి నియమించడం సంతోషకరం,” అన్నారు.అలాగే తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రెస్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర బోర్డు సభ్యుడిగా నియమించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు రాజకీయంగా వేరు అయినప్పటికీ ఆధ్యాత్మికంగా ఒకటేనని, తెలుగు ప్రాంతాల అభివృద్ధి పట్ల సమదృష్టితో వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల పొట్టగొట్టొద్దు..

## ఇందిరమ్మ రాజ్యం లో కార్మికులకు ఓరిగింది ఎమీ లేదు...



జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్టగోట్టొద్దని, ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులకు ఒరిగిందేమీ లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు.బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ం% వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జగిత్యాల జిల్లా నాలుగో మహాసభ గొల్లపెల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో జరిగింది మహాసభ ప్రారంభం సూచికగా సిఐటియు పథకావిష్కరణలు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్ చేశారు. అనంతరం జరిగిన మహాసభకు జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాల నిర్వహణతో పాటు పల్స పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారు. ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా. నిరంతరం సేవలందిస్తున్నారు. అటువంటి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలి కొదిలేస్తున్నాయి. అట్టడుగు పంచాయతీ సిబ్బందికి మా యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనా-పోరాటాలు, సమ్మెలు చేసి అనేక హక్కులను సాధించి పెట్టింది. ఐనా వారు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.జిల్లా గౌరవాధ్యక్షులు గా పులి మల్లేశం, జిల్లా అధ్యక్షుడుగా కొమటి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జంగిలి ఎల్లయ్య, కోశాధికారి గా నేరళ్ళ మెహన్, ఉపాధ్యక్షులు గా న్వాతరి మల్లవ్వ, గుడిసె దేవయ్య,శాతల్ల రాజెందర్ , సహయ కార్యదర్శులు గా సురుగు నవిన,మాలోతు రాజు నాయక్,వడ్కపురం రాజయ్య లతో పాటు 14 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర సహయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెల్మలపల్లి వెంకట చారి, నాయకులు కనికరపూ సత్తయ్య,సిరివెల్లి సాయి, జోగవ్వ, లక్ష్మీ నారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ రెండవసారి ముఖ్యమంత్రి కావాలి

### వైయస్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 100 పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమాన్ని, నేటినుండి ప్రారంభించారు, వైయస్ జగన్ చేసిన అభివృద్ధి పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో మరువలేనివని వారి తండ్రి నాటి నుండి ఈనాటి వరకువైఎస్కుటుంబంకివీరఅభిమానిగానడిచాననిఈకార్యక్రమంలోభాగం గాఇడుపులపాయలొ మహానేత వైయస్ఆర్ గాట్ వద్ద నివాళులు అర్పించి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు,భగవంతుని ఆశీస్సులు మహానేత వైఎస్ఆశీస్సులు ప్రజల ఆశీస్సులు జగన్ అన్నకి ఎల్లవేళలా ఉండాలని ఉండాలని అన్నారు.



# బీసీ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

జగిత్యాల జిల్లాగొల్లపెల్లి మండలం అక్టోబర్ 15 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గొల్లపెల్లి మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 18వ తేదీన జరిగే రాష్ట్ర బంద్ కు మద్దతుగా మండలంలోని బీసీ కులాల నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ సీనియర్ నాయకులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# కొత్త టీచర్ల వార్షికోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట: 2024 డీఎస్సీ ద్వారా నర్మెట్ట మండలం కి వచ్చిన 16 మంది ఉపాధ్యాయులు గత ఏడాది అక్టోబర్ 10 వ తేదిన నియామక పత్రాలు అందుకొని మండలం లో విధులు నిర్వర్తిస్తున్నారు.సంవత్సరం సర్వీస్ పూర్తి అయిన సందర్భంగా మండల విద్య వనరుల కేంద్రం లో వేడుకలు జరిపారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న యం.ఐలయ్య మాట్లాడుతూ కొత్త టీచర్ల ద్వారా అనేక పాఠశాలల్లో టీచర్ల కొరత తీరి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రాబోయే కాలంలో టీచర్లు మరింత మెరుగ్గా పనిచేసి అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చి దిద్దాలని పేర్కొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన వేల్పుకొండ లాస్య,ధీరన్,పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వేల్పుకొండ మంజుల మహేందర్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ పిల్లల జన్మదిన వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుక సందర్భంగా నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చాలని తీర్చే విధంగా అన్నదాన కార్యక్రమాలతో ఆకలి తీరుస్తూ మనవత్వాన్ని చాటుకుంటున్నారని ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లాస్య ధీరన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు అంజి,కొయ్యడ రవి,పండుగ నరేష్,బింగి నరసింహులు, బొట్ల సాయి,జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధ కుమారస్వామి,వేల్పుకొండనర్సింహులు,బొల్లపల్లికుమారస్వామి,సత్తయ్య,యాదగిరి,మురళి,వెంకటస్వామిసుమన్,రవి,శేఖర్విజయ్,అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# బాస్కో సేవ సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సెప్టెంబర్15మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామంలో బాస్కో సేవా సమితి,మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ నీడ్స్ఆధ్వర్యంలో లింగ సమానత్వం సంక్షేమ పథకాలపై పై గ్రామ ప్రజలకు పురుషులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కల శిరీష,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం సాధించడానికి గ్రామ ప్రజలు పెద్దల పాత్ర కీలకం ఈ సమానత్వాన్ని సాధించడానికి ప్రజలు విద్య ఆర్థిక స్వేచ్ఛ సమాన అవకాశాలు పొందేలా చూడాలి అని అన్నారు,విద్య మరియు ఆరోగ్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంతోపాటు బాల్య వివాహాలు గృహింస సామాజిక సమస్యలకు సహాయపడుతున్నారని ఇంటి పనులలో స్త్రీలతో పురుషులు సమానంగా బాధ్యతలు పంచుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్,కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# ఈ నెల 18 న జనగామ జిల్లా బంద్





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీసీ ల ఐక్యతను చాటేలా ఈ నెల 18 న జనగామ జిల్లా బంద్ తలపెట్టాలని బీసీ జేఏసీ నాయకులు అన్నారు.జిల్లాలోని కురుమ కమ్యూనిటీ హాల్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్పై హైకోర్టు విధించిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ,వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశానికి జాయ మల్లేష్ (కురుమ),పండుగ హరీష్ ముదిరాజ్ సభాధ్యక్షత వహించారు.సమావేశానికి బీసీ జేఏసీ కన్వీనర్గా సేవెల్లి సంపత్ (కురుమ)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.సేవెల్లి సంపత్ మాట్లాడుతూ అక్టోబర్ 18న జరగబోయే బీసీ బంద్కు అన్ని వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని,అదేవిధంగా విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో మూసివేయాలని కోరారు.బీసీల హక్కులను కాపాడుకునే దిశగా రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.జనాభా దామాషా ప్రకారం బీసీ లకు అందాల్సిన వాటా అందడం లేదని అగ్ర వర్ణాల నాయకులు బీసీ లను అణగదొక్కుతున్నారని,ఇప్పటికైనా బీసీ లు ఐక్యతను చాటిచెప్పాలన్నారు.సమావేశంలో ప్రముఖ బీసీ జేఏసీ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్,డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్,సాదిక్ అలీ,జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు,ప్రశాంత్ యాదవ్,మరియు బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడారు.హైకోర్టు స్టేను తక్షణమే రద్దు చేయాలని,బీసీలకు తగిన న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 బంద్కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ,జనగాం జిల్లాలో కూడా బంద్ను విజయవంతంగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా చిక్కుడు బాలయ్య ముదిరాజ్ (రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు),రామేశ్వర్ చారి, చౌదర్పల్లి చంద్రశేఖర్,ధర్మపురి శ్రీనివాస్,పిట్టల రజనీకాంత్, బోళ్ల రాజ్ కుమార్,నీల సాంబరాజు,మారబోయిన శ్రీనివాస్,ఎన్.మహేందర్, సత్యం శ్రీనివాస్,శ్రీనివాస్,కే. రాజు,బండ చంద్రమౌళి,ఎం. సత్తయ్య,శ్రీనివాస్ నరసింహులు,సమ్మయ్య యాదవ్,కే.అవినాష్,మదన్, చింతకింది మల్లేష్,బోళ్ల సంపత్ యాదవ్,పూర్ణచందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే రహదారి బంద్..

# కల్వర్టును హై లెవెల్ బ్రిడ్జ్ గా మార్చాలి





అక్టోబర్ 15 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలంకూరెళ్ళ నుండి రాఘవపురం, నర్సాపురం వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టును హైలెవెల్ బ్రిడ్జిగా మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు,కూరేళ్ల గ్రామంలో ఉన్న కల్వర్టును డివైఎఫ్ఐ,ఇతర ప్రజా సంఘాలతో పరిశీలన చేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా కూరెల్ల గ్రామం నుండి రాఘవాపురం నర్సాపురం గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారిగా కల్వర్టు ఉన్నది కానీ చిన్నపాటి వర్షానికి కల్వర్టు మొత్తం గుంతల మయంగా మారి పైనుండి వర్షపు నీరు, మొగుళ్ళ చెరువు,ఎల్లమ్మ చెరువు నీరు కాలువ నీరు, పోవడం మూలంగా కల్వర్టు మొత్తం ధ్వంసం అయ్యి అనేక ప్రమాదాలకు కారణమయ్యింది,రాఘవపురం నరసాపురం గ్రామాల నుండి విద్యార్థులు ప్రజలు వ్యాపారస్తులు ఎడ్లవారిగూడెం,పరిసర ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు,మొన్న కురిసిన వర్షానికి రెండు రోజులు రాకపోకలకు ఇబ్బంది జరిగింది,అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలకు చదువులకు దూరమై రైతులు పంట పొలాలకు దూరమై జీవాలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని వారన్నారు,స్థానిక శాసనసభ్యులు పరిశీలనకే పరిమితమయ్యారు తప్ప ప్రత్యామ్నాయ పనుల కోసం ఎలాంటి శ్రద్ధ చూపలేదని వారు అన్నారు,వెంటనే కూరెళ్ళ నుండి నర్సాపురం, రాఘవపురం కల్వర్టును హైలెవెల్ బ్రిడ్జిగా మార్చి రైతుల విద్యార్థుల ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,సీనియర్ నాయకులు భాషాబోయిన రాములు,బండా బీరయ్య, నాయకులు గడ్డం నాగేష్, ఏళ్లంకి స్వామి,వెంకటయ్య, బండ శివయ్య,నిమ్మల సత్తయ్య, మహేష్,మేకల పాండు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.



షాద్ నగర్,అక్టోబర్,15(మన సాక్షి గొంతుక)అమ్మాయిల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు షి టీమ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్, ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి.బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ విద్యార్థులకు షీ టీమ్స్,సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.సైబరాబాద్ డీసీపీ సృజన ఆదేశాల మేరకు గాను ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఇన్స్పెక్టర్ తెలిపారు...ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,,,విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన,ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో,కళాశాలలో,బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అమ్మాయిలు ఆకతాయిల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కళాశాల విద్యార్థి,విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు సురేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,సంధ్య,వెంకటేష్, ట్రాఫిక్ ఎట్ కానిస్టేబుల్ జితేందర్ రెడ్డి, కళాశాల లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు...

# ఇబ్రహీంపట్నం హోటల్లో సెట్ దోషలో ఈగ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపల్ చౌరస్తాలోని హోటల్ లో దోశలో ఈగలు వచ్చాయి. ఇబ్రహీంపట్నం మొలుగు శ్రీనివాస్ బుధవారం హోటల్ లో మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తినడానికి సెట్ దోశ ఆర్డర్ ఇవ్వగా పనిచేసే వ్యక్తి దోష తీసుకువచ్చి టేబుల్ పై పెట్టగా ఆకలితో ఉన్న శ్రీనివాస్ దోష తినడం ప్రారంభించగానే దోష కురుమలో చనిపోయిన ఈగ కనిపించడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నించగా ఈగ వస్తే ఏం చేయమంటారని, కావాలంటే కురుమ తెచ్చిస్తా తినండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురైన శ్రీనివాస్ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాడు. శ్రీనివాస్ అప్పటికే ఈగ ఉన్న కుర్మను శ్రీనివాస్ తినడం జరిగింది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ హోటల్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.హోటల్ లో ఇదివరకు కూడా ఈగలు, బొద్దింకలు వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇలా వరుసగా ఈగలు బొద్దింకలు రావడంతో స్థానిక ప్రజలు ఈ హోటల్ ను చీట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# బాధితునికి భరోసానిచ్చిన... ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన అంకం గజేందర్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్ళాడు అక్కడ అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల చికిత్స పొందుతూ అక్కడే ఉండిపోయాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి బాధితుని పరిస్థితి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు తెలియజేయగ స్పందించి స్వగ్రామానికి తీసుకురావడానికి కృషి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్వదేశానికి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే సత్యం, కి బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా వాణి లో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: గాంధీభవన్ లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి బుధవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి.



# విద్యార్థులు యువకులు తమ లక్ష్యాలను చేరుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: తల్లిదండ్రులు దేశం గర్వపడేలా విద్యార్థులు,యువకులు భవిష్యత్తులో తమ లక్ష్యాలను చేరుకోవాలని మాజీ సిబిఐ మాజీ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాల్ కేంద్రం లోని సాయి ఫంక్షన్ హాల్ లో బుధవారం వాసవి గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్, ప్రతిభ కళాశాలల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ అధ్యర్యంలో వాసవి ఇంపాక్ట్ 2025 అనే విద్యార్థులు, యువత కు ఉత్తేజపరిచి,తమ లక్ష్యాలను చేరుకునేలా మోటివేషన్ కార్యక్రమం నిర్వహించగా

ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ అడిషనల్ డిజిపి,రిటైర్డ్ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మి నారాయణ(ఐ.పి. ఎస్) మాట్లాడుతూ..... విద్యార్థులు యువకులు సమాజంలో దేశం గర్వపడేలా ప్రపంచానికి దేశ కీర్తిని చాటి చెప్పిన డా. ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద లాంటి వ్యక్తులను జీవితంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

పుస్తకం మీద తమ ఫొటోస్ ఎందుకు రాకూడదని మనలో మనం ఆలోచన చేస్తే ప్రతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.

ఇంటర్మీడియట్ విద్యలో జీవిత లక్ష్యాలను నిర్దేశించు కుంటే భవిష్యత్తు బంగారమయం అవుతుందన్నారు.10 వేల గంటలు పని చేస్తే అనుకున్న గమ్యాలను చేరతారు.

ప్రపంచంలోనే గొప్ప సైంటిస్ట్ వాల్బర్ట్ ఐన్ స్టిన్ ఎంతో కష్టపడి కింది స్థాయి నుండి ఎదిగి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు.

ముఖ్యంగా సోషల్ మీడియాతోనే విద్యార్థుల విలువైన సమయం వృధా అవుతుందని అన్నారు.ఫేక్ బుక్, ఇంస్టాగ్రామ్, అనవస వాట్సప్పు దూరంగా ఉండాలని యువత, విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో ముఖ్యంగా మూడు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని తమ తల్లిదండ్రులు గర్వపడెలా,తమ కాలేజీకి తామే ముఖ్య అతిథిగా పాల్గొనాలని, తమ ఆటోగ్రాఫ్ కోసం ప్రజలందరూ క్యూ కట్టేలా జీవితన్ని తీర్చిదిద్దుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదారం శేఖర్ గౌడ్, బిఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి వాసవి,ప్రతిభ కళాశాలల సిబ్బంది నాయకులు ఎన్ను గోవర్ధన్ రెడ్డి,చిలుకల యాదగిరి,దిలీప్ గౌడ్,కుమార్,సతీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు